31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 8

## సెంట్రల్ ముస్లిం కమిటీ
# ఎన్నికల కమిషనర్‌కు అభినందనలు



**చురకలు విలేఖరి, జగిత్యాల మార్చి 17 :** జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా ఎన్నికైన సందర్భంగా, తనకు రిపోర్టర్ ఫీల్డ్‌లో మార్గదర్శకత్వం అందించి జీవితానికి దారి చూపిన గురువు ఇమ్రాన్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువు ఇమ్రాన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయాలని ఆ భగవంతుడిని, అల్లాను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.





# జీవన్‌కు కేసీఆర్ పిలుపు

- **ముహూర్తం ఖరారు పాత దోస్తుతో చెలిమికే మొగ్గు**
- **జీవన్ పార్టీ మార్పుతో మారనున్న రాజకీయాలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17:** సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డి తన రాజకీయ నిర్ణయాలని శర వేగంగా తీసుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో సంచలనంగా మారిన జీవన్ రెడ్డి నిర్ణయాలపై కాంగ్రెస్ పార్టీలో కల్లోలం రేగుతుంది. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేరికతో కలహాల కాపురం గా మారిన జగిత్యాల జిల్లా పరిపాలన వ్యవహారం ముగింపు దశకు చేరుకుంటుంది. జీవన్ రెడ్డి తన సుదీర్ఘకాల రాజకీయ శిబిరం కాంగ్రెస్ పార్టీ నుండి వైదొలగి తన పాత దోస్తు కేసీఆర్ వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నారు. బిఆర్ఎస్ లో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు జీవన్ రెడ్డి వర్గీయులు పేర్కొంటున్నారు. ఇప్పటికే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు అన్ని తొలగించి కేవలం జీవన్ రెడ్డి ఫోటోతో కూడిన ఫ్లెక్సీలను మాత్రమే ఏర్పాటు చేశారు. ఇది ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్న సంకేతాలను కొద్ది రోజుల నుండి అందిస్తున్నారు. ఇప్పటికీ పలుమార్లు జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు అధిష్టానం రంగంలో దిగి జగిత్యాలకు చేరుకున్న లాభం లేకుండా పోయింది. ఉత్తర తెలంగాణ రాజకీయాలను శాసించిన జీవన్ రెడ్డి, ఢిల్లీ పెద్దల జోక్యంతో కొద్దికాలం సద్దుమనిగినప్పటికీ -2లో






**కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవలే తాను పార్టీలో కొనసాగడం పై ఆలోచిస్తున్నానని చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటూ జగిత్యాల నియోజకవర్గంతో పాటు అటు రాష్ట్ర, ఇటు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఇటీవలి కాలంలో జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలతో సీనియర్ నేత జీవన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం ఊపందుకొని చివరికి తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేనని స్వయాన జీవన్ రెడ్డి బహిరంగంగా అనేక మార్లు పేర్కొన్నారు.**

# జీవన్ మరో దారి

- **కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా....?**
- **25న క్యాడర్ తో సమావేశం అనంతరం పార్టీకి రాజీనామా....!**
- **ఏప్రిల్ 5న భారీ సభ ద్వారా గులాబీ పార్టీలో చేరిక**
- **అధిష్టానం బుజ్జగించిన రాజీనామా వైపే మొగ్గు**
- **5 నియోజకవర్గాల అభిమానుల ముక్కుమ్మడి రాజీనామా**
- **గులాబీ క్యాడర్ కు జీవన్ చేరిక పై సాంకేతాలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** ఇటీవలే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా మోసిన వారికే కౌన్సిలర్ల బిఫాంలు కేటాయించాలని ఆయన వ్యాఖ్యనించగా, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేసి జగిత్యాలలో 30 టిక్కెట్లు, రాయికల్ లో 8 టిక్కెట్లు కేటాయించడంతో జీవన్ రెడ్డి అధిష్టానం తీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిఫాంలు ఆశించి భంగపడ్డ కార్యకర్తలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా పోటి చేయించి వారికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిరహించి 25 సీట్లలో 15 మందిని గెలిపించుకున్నారు. అయితే బిఫాంల కేటాయింపులో తనకు అన్యాయం జరిగినా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవిని మాత్రం వలసవాదులుగా కాకుండా, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించాలని పార్టీ పెద్దలను కోరారు. అయితే మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికకు ఒక్క రోజు ముందు కూడా జీవన్ వర్గానికి చెందిన వారికే చైర్ పర్సన్ పదవి ఇస్తామని చెప్పి తీరా మున్సిపల్ చైర్పర్సన్ పదవిని కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రతిపాదించిన వారికే కేటాయించడంతో జీవన్ రెడ్డి అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తాను ఎన్ని రోజులు అవమానాలు భరించాలని, కాంగ్రెస్ పార్టీలో తాను కొనసాగాలా వద్దా అనే అంశం ఆలోచిస్తున్నానన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ సీఎం కేసిఆర్ తో మాట్లాడించినట్లు ప్రచారం జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభివృద్ధి కోసమే తాను ప్రభుతంతో కలసి పని చేస్తున్నానని చెబుతూ పార్టీ వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే వర్గానికి ఎందుకు పెద్దపీట వేస్తున్నారని పలు సందర్భాల్లో అధిష్టానాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల వేళ తన వర్గానికి పార్టీ బిఫాంలు కేటాయించకపోవడంతో స్వతంత్రులుగా బరిలో నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రచారం చేసి ఏకంగా 15 మందిని కౌన్సిలర్లను గెలిపించుకున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ -2లో

### లక్కీడ్రాల పేరిట లూటీ...

# పట్టించుకోని పోలీసులు

### మళ్లీ మోసాల బారిన పడతారా ప్రజలు?




(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

జగిత్యాల జిల్లాలో మోసాల ముఠాలు మళ్లీ నిశ్శబ్దంగా తమ వల విసురుతున్నాయి. ఒకప్పుడు ప్రజలను కుదిపేసిన "లక్కీ డ్రా" మోసాలు ఇప్పుడు కొత్త రంగు, కొత్త ఆకర్షణలతో తిరిగి రంగంలోకి దిగుతున్నాయి. "కేవలం చిన్న మొత్తం పెట్టుబడి పెట్టండి... లక్షల విలువైన బహుమతులు గెలుచుకోండి..." అనే ఆకర్షణీయమైన వాగ్దానాలతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. భూముల పేరిట నమ్మకం కలిగిస్తూ, కూపన్ల రూపంలో డబ్బులు సేకరించడం... ఆపై ద్విచక్ర వాహనాలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, మొబైల్ ఫోన్లు వంటి ఖరీదైన బహుమతులను లక్కీ డ్రా ద్వారా అందిస్తామని ప్రచారం చేయడం.. ఈ మొత్తం వ్యవహారం బయటకు ఒక పెద్ద అవకాశం లాగా కనిపిస్తున్నా, లోపల మాత్రం మోసపూరిత వ్యవహారం నడుస్తోందనే అనుమానాలు రోజు రోజుకీ బలపడుతున్నాయి. ప్రత్యేకంగా సామాన్య ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకుని ఈ ముఠాలు తమ వ్యూహాలను అమలు చేస్తున్నాయి. "తక్కువ పెట్టుబడితో పెద్ద లాభం" అనే ఆశను నాటుతూ, భూమి అనే భావోద్వేగ అంశాన్ని ఉపయోగించి నమ్మకం కలిగిస్తున్నారు. గ్రామాల్లో పోస్టర్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ఈ స్కీములను విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజల్లో ఒక తప్పుడు ఆశాభావాన్ని పెంచుతున్నారు. అయితే వాస్తవం ఏమిటంటే.. ఇలాంటి స్కీములు చాలా వరకు ఒకే లక్ష్యంతో నడుస్తాయి. ఎక్కువ మందిని ఆకర్షించి డబ్బులు సేకరించడం. డ్రా జరిగేలోపు నిర్వాహకులు గల్లంతవ్వడం, లేదా పారదర్శకత లేకుండా బహుమతుల పంపిణీ జరగడం వంటి ఘటనలు గతంలో ఎన్నో చోట్ల నమోదయ్యాయి. అయినప్పటికీ, ఆకర్షణీయమైన ప్రకటనల వలలో పడుతున్న ప్రజలు ఈ ప్రమాదాలను పట్టించుకోకుండా ముందుకు వస్తుండటం ఆందోళనకరం. ఇది కేవలం ఒక ప్రకటన కాదు... అమాయకుల ఆశలను వేటాడే ఒక మోసపూరిత వ్యవస్థగా మారుతోందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**ఆకర్షణల వెనుక అసలు ఆట**

రూ. 999 వంటి చిన్న మొత్తంతో "లక్షల విలువైన బహుమతులు" అన్న మాటలు వినిపించగానే చాలా మంది ఆశతో ముందుకు వస్తున్నారు. కానీ వాస్తవంగా ఇది ఒక పాత మోసపూరిత పద్ధతి.. మనీ సర్క్యులేషన్ స్కీమ్ కొత్త రూపంలో తిరిగి ప్రవేశిస్తున్నదే. కూపన్లు అమ్మడం, డ్రా పేరుతో ప్రజల డబ్బులు సేకరించడం, తర్వాత గల్లంతవడం.. ఇది గతంలో జరిగిన సత్యం.

**పోలీసుల మౌనం... మోసగాళ్లకు బలం?**

జగిత్యాల జిల్లాలో ఈ లక్కీ డ్రాల ముసుగులో జరుగుతున్న కార్యకలాపాలు బహిరంగ రహస్యాల్లా మారిపోయాయి. గ్రామాల్లో పోస్టర్లు... పట్టణాల్లో బ్యానర్లు... సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం.. అన్ని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోవడంలో జగిత్యాల పోలీసులు చూపుతున్న నిర్లక్ష్యం అనేక అనుమానాలకు తావిస్తోంది. "చూస్తూ చూస్తూ వదిలేయడం" అనే ధోరణి మోసగాళ్లకు మరింత ధైర్యాన్ని ఇస్తోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. చట్టం ఉన్నా అమలు లేకపోతే... అదే పరిస్థితిని దుర్వినియోగం చేసుకునేది ఇలాంటి ముఠాలే. ఇప్పుడున్న ఈ మౌనం.. రేపటి పెద్ద మోసాలకు పునాది వేస్తోందనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతుంది. ఇంత బహిరంగంగా జరుగుతున్నా... పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతం జగిత్యాల ప్రజలకు చేదు అనుభవాలే మిగిల్చింది. రెండు దశాబ్దాల క్రితం ఇదే తరహా లక్కీ డ్రాలు, మనీ సర్క్యులేషన్ స్కీములు పేరిట వందలాది కుటుంబాలు తమ కష్టార్జిత డబ్బును కోల్పోయాయి. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. కొందరి జీవితాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ సంఘటనలు ఇప్పటికీ ప్రజల జ్ఞాపకాలలో చెరగని ముద్రగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు అదే మోసం మరోసారి కొత్త ప్యాకేజింగ్‌తో, మరింత ఆకర్షణీయంగా ప్రజల ముందుకు వస్తోంది. పేరు "లక్కీ డ్రా"... రూపం కొత్తది... కానీ లోపల దాగి ఉన్న కథ మాత్రం పాతదే. ఇలాంటి పరిస్థితుల్లో పోలీసులు ముందుగానే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. మోసగాళ్లు లాభపడతారు... అమాయక ప్రజలు నష్టపోతారు.

# జీవన్ మరో దారి

**మొదటి పేజీ తరువాయి....** జగిత్యాల, రాయికల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ చిన్నభిన్నం చేశారని, దీంతోనే రాయికల్ మున్సిపాలిటీని బిజెపి కెవసం చేసుకుందన్నారు.

**జీవన్ చేరికపై నాయకులకు కేసీఆర్ సిగ్నల్.....**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కు రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలోకి వస్తున్నట్లు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంభాషించినట్లు తెల్సింది. మాజీ మంత్రి కొప్పుల ఈశర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, పార్టీ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కలకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే కలకుంట్ల సంజయ్ కు ఇటీవల కేసీఆర్ సాంకేతాలు ఇచ్చినట్లు, వారంతా జీవన్ రెడ్డి చేరికపై సుముఖంగా ఉన్నట్లు తెల్సింది.

**5 నియోజకవర్గాల క్యాడర్ తో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరిక....**

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరు తెచ్చుకున్న జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులు అందరి కంటే జీవన్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా జీవన్ రెడ్డి పేరొందారు. 2020లో టిపిసిసి చీఫ్ గా జీవన్ రెడ్డికి అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆయన పలు సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణలో అధికారం దక్కించుకోగా, అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా గెలిచి ఉత్తర తెలంగాణలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకెక కాంగ్రెస్ ప్రతినిధిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2018 ఎన్నికల్లో జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేగా ఓటమి పాలైన, 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో తొలి ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించి శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఏకైక సభ్యుడిగా ఉంటూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా అధికార బిఆర్ఎస్ పై పోరాటం చేశారు. ఆ సమయంలో అప్పటి సీఎం కేసిఆర్ జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించిన ఆయన మాత్రం పార్టీ ఫిరాయించకుండా పార్టీ పటిష్టతత కోసం పని చేశారు. ఈ నెల 25న గొల్లపల్లి రోడ్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జీవన్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన నాయకులు, వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలంలోని కొందరు నాయకులు, చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి, వెల్లటూర్, ఎండపల్లి, పెగడపల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ పట్టణాలకు చెందిన కొందరు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కూడా జీవన్ రెడ్డితో పాటు రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. ఏప్రిల్ 5న వీరందరితో జగిత్యాలలో కేసీఆర్ నేతృత్వంలో భారీ బహిరంగ సభ నిర్వహించి బిఆర్ఎస్ లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిసింది.

**రైతు, ప్రజా వ్యతిరేకత పై ఇక పోరాటమే.....**

అధికార పార్టీలో ఉండటంతో ఇంతకాలంగా ప్రజా, రైతు వ్యతిరేక పథకాల పై మోనంగా ఉన్నా జీవన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేయనున్నట్లు తెలిసింది. పంటల భీమా పథకం, మొక్క జొన్న కేంద్రాలు తక్షణమే ప్రారంభం చేయాలని, మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వ వ్యతిరేకత పై సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడంతో తన నిరసన ప్రారంభం చేసినట్లు భావిస్తున్నారు. అదేవిధంగా మరిన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పై మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.

# జీవన్‌కు కెసిఆర్ పిలుపు

**మొదటి పేజీ తరువాయి...** డాక్టర్ సంజయ్ కుమార్ చేరికతో జీవన్ రెడ్డిల, కాంగ్రెస్ అధిష్టానం మధ్య అగాదం మరింత పెరిగి పెద్దది కావడంతో ఇక ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఉగాది సందర్భంగా కాస్త ఇటు అటు ఆగినప్పటికీ కాంగ్రెస్ కు రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిక ఆ రెండు జరిగిపోతున్నాయని, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల,ధర్మపురి, కోరుట్ల, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గల్లోని మల్యాల, కొడిమ్యాల, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్, ఎండపల్లి, కథలాపూర్, మేడిపల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో జీవన్ రెడ్డి ప్రభావం ఉన్నది. ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జీవన్ రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ లో తీసుకెళ్లేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. దీనికోసం తేదీని ఖరారు చేచినట్లు సమాచారం.ఉగాది తర్వాత ఈ నెల 25 న మంచి ముహూర్తంగా భావించి అదే రోజు రాజీనామా చేయనున్నట్లు తెల్సింది. అ తర్వాత ఏప్రిల్ 5 న కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ ను జగిత్యాల లో ఏర్పాటు చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెల్సింది. సాధారణంగా కాంగ్రెస్ పార్టీ రెడ్డిలకు అనుకూలంగా కనిపించే పార్టీగా గుర్తింపు ఉన్నది. దీంతో జీవన్ రెడ్డికి ఉమ్మడి జిల్లాలో కూడా రెడ్డి వర్గాల నుండి పుష్కలంగా మద్దతు ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం ఒక రకంగా పెద్ద షాక్ ఇవ్వడమే అవుతుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఉ మ్మడి జిల్లాలో జీవన్ రెడ్డి ప్రభావం ఉంటుందని అంటున్నారు. జీవన్ రెడ్డి రాజకీయాలలో వివాద రహితుడు గానే పేరు తెచ్చుకున్నారు. కింది స్థాయి కార్యకర్తల నుండి ఢిల్లీ పెద్దలకు పరిచయాలు కలిగిన జీవన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం నష్టంగానే భావిస్తున్నారు. కెసిఆర్ కు జీవన్ రెడ్డి టిడిపి కాలం నాటి మిత్రుడే కావడమే కాకుండా కాంగ్రెస్ పార్టీలో కూడా ఇద్దరి మధ్య మిత్రుత్వం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ జీవన్ రెడ్డి టిఆర్ఎస్ చేపట్టిన అనేక కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర సాధన అనుకూల ఉద్యమాలను జోడించి కేసీఆర్ వెంట నడిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బి ఆర్ఎస్ చేర్చుకోవడంతో ఉమ్మడి జిల్లాలో జీవన్ రెడ్డి ప్రభావం తీవ్రంగా ఉంటుందని బిఆర్ఎస్ కు కలిసివచ్చే అంశంగా మారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సమయంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవన్ రెడ్డి పార్టీ మారడం కాంగ్రెస్ పార్టీకి నష్టమే అంటున్నారు ఈ నష్టాన్ని పూడుచుకోవడానికి జగిత్యాల జిల్లాలో ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జీవన్ రెడ్డికి శిష్యుడు కావడం ఇప్పుడు ఆయన ఏ విధంగా స్పందిస్తారు అనేది చూడాలి.

**శిష్యుడు మంత్రివర్గంలో గురువు బిఆర్ఎస్ గూటికి....!**

ప్రధాన శిష్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడం వెనుక జీవన్ రెడ్డి ప్రధానంగా పనిచేశారు.ఆటు లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో గెలుపు వెనుక జీవన్ రెడ్డి మంత్రం బాగా ఉపయోగపడింది. చాలా విషయాల్లో అడ్లూరుని వెంటవేసుకు వచ్చిన జీవన్ రెడ్డి నిర్ణయాలని సపోర్ట్ చేస్తూ వచ్చారు.ఇప్పుడు లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రాతినిధ్య వహిస్తుండగా ఆయన గురువు లాంటి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ గూటికి చేరడం జగిత్యాల జిల్లాలో కలవరం రేపుతుంది. ఈ ఇద్దరి మధ్య ఉన్న గురు శిష్యుల బంధం రేపు మాపు తెగిపోతుందని చెప్పక తప్పదు. అయితే గతంలో కూడా జీవన్ రెడ్డిని బుచ్చగించడానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీధర్ బాబు, లాంటివారు పలుమార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ప్రాధాన్యత ఇవ్వడంతో తనకు సరైన గుర్తింపు రావడంలేదని ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండడం వృధాగా భావించి ఆయన బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు.

# సాయిల్ హెల్త్ కార్డు,ఫార్మర్ కిట్ పంపిణీ

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (17) :** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ రైతు వేదిక క్లస్టర్ లో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,వ్యవసాయ శాస్త్రవేత్తలుతో ప్రకృతి వ్యవసాయం పైన మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించడం జరిగింది. రసాయనాలు



ద్వారా అధికంగా ఆధారపడడం వలన నేల ఆరోగ్యం క్షీణించడం తో పాటు పంటల దిగుబడి తగ్గడమే కాకుండా కాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి కావున ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని సుచనలు చేశారు.

రైతులకి సాయిల్ హెల్త్ కార్డు తో పాటు ఫార్మర్ కిట్ లు ఇబ్రహింపట్నం వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు సాయి కృప, ప్రవళిక సర్పంచ్ లు పుప్పాల లక్ష్మి, సర్పంచ్ పోనాకంటి వెంకట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్‌కు వినతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (17) :** మొక్కజోన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరుతు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల భారతీయ జనతా పార్టీ పక్షన మండల అధ్యక్షులు బాయిలింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని,



రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని, ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలని వినతి పత్రం లో కోరారు. ఈకార్యక్రమంలో పార్టీజనరల్ సెక్రెటరీ వెంకటేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంజీవరెడ్డి ,ఎల్లా శ్రీనివాస్, లవంగ రాజశేఖర్, దేవన్న, బుద్ధం నరేష్, కోటగిరి వెంకటస్వామి, గుండేటి సతీష్, పోస్తేం మహేందర్ , పసునూరి కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామ్యూల్‌పై

# డిడిఎన్ అర్చకుల ఫిర్యాదు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** ఓ కార్యక్రమంలో గాంధీభవన్ సాక్షిగా హిందూ ధార్మిక, వేద మంత్రాల బ్రాహ్మణ అర్చక వ్యవస్థను కించపరుస్తూ వ్యంగంగామాట్లాడి బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని వెల్గటూర్ ఎండపల్లి ఉమ్మడి మండలాల దూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యం లో వెల్గటూర్ పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం కార్యదర్శి తిప్పర్తి భూమయ్య చారి, జగిత్యాల జిల్లా దూపదీప నైవేద్య అర్చక సంఘం గౌరవ అధ్యక్షులు పదిరె నారాయణ రావు, అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి, పూర్వాధ్యక్షులు ఎడ్లపల్లి రాజశేఖర్ శర్మ, జక్కాపురం లక్ష్మణస్వామి, అహోబలం దీపక్ శర్మ, సింహాచలం నరేష్, గంట్యాల విద్యాసాగర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త అరెస్టు



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 17 :** భార్యపై హత్యాయత్నం కేసు లో నిందితుడిని మంగళవారం ధర్మపురి పోలీసులు రిమాండు తరలించారు. మంగళవారం ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మహేష్ వివరాలు వెల్లడించారు. ధర్మపురి పట్టణానికి బడుగు నవీన్ తో ధర్మపురి మండలం లోని తుమ్మెనల గ్రామానికి చెందిన మసీదు రమ్యతో నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగిందని, వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత నుండి వారి మధ్య అనేక విషయాలలో గొడవలు జరిగియాని, పెద్ద మనుషులలో పలుమార్లు చర్చలు జరిగిన కూడా ఐదు నెలల క్రితం మరల గొడవపడి మసీదు రమ్య అప్పటినుండి తన తల్లి తో కలిసి ధర్మపురి లో ఉంటుందన్నారు. అప్పటినుండి నవీన్ తన భార్యపై కోపం పెంచుకున్నాడని, అలా కోపంతో సోమవారం బడుగు నవీన్ తన భార్య దగ్గరికి వెళ్లి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ని మీద పోసి నిప్పంటించాడని తెలిపారు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారని, ప్రస్తుతం రమ్య వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధితురాలి తల్లి రజిత ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## ఫకీర్ కోండాపుర్‌లో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.చిన్నారులు చేసిన నృత్యలు పలువురిని అకట్టుకున్నాయి.ఈసందర్భంగా సర్పంచ్ తోటా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవలని,పెచదువులకు వెళ్ళె విద్యార్థులు బాగా చదవాలని గ్రామానికి,పూర్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యయులు రేణుక,ఉప సర్పంచ్ గుంటి పుష్ప,మాజీ ఎస్ఎంసి చైర్మన్ సింగని మారుతి,వివో దీప,కారోబార్ గంగారం ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమం



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్వచ్ఛపరిశు భ్రత కార్యక్రమం నిర్వహించారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో చెత్త,పిచ్చిమొక్కలు,గడ్డి తొలగించి ఎస్సై ఉదయ్ కుమార్ తోసహ పోలీస్ సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యమని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛభారత్



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 17 :** 99రోజుల ప్రజా పాలనలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఆదేశాల మేరకు మంగళవారం ధర్మపురి పోలీస్ స్టేషన్లో సీఐ ఎలపాటి రాంనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి సబ్ ఇన్స్ పెక్టర్ గురక మహేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మహేష్ లు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా తమ తమ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో అనారోగ్యాన్ని దూరం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పులి రవికుమార్, రామస్వామి, కానిస్టేబుల్ లు రమేష్ నాయక్,రణధీర్, అరిఫ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కకాటుకు గురైన బాలుడు చికిత్స పొందుతూ మృతి

**-50 లక్షలు ఖర్చు చేసినా దక్కని ప్రాణం**
**-తీవ్ర విషాదంలో కుటుంబం**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో 15 నెలల క్రితంకుక్క కాటుకు గురైన 8ఏళ్ల బాలుడు చికిత్స పొందుతూ చివరికి ప్రాణాలు కోల్పోవడం,50లక్షలు ఖర్చుచేసినా కొడుకును బ్రతికించుకోలేక తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే కోటిలింగాలకు చెందిన మంచికట్ల శ్రీనివాస్,మాదవి దంపతులకు ఒక కూతురు, కుమారుడు కాగా ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో ఉంటారు. బంధువుల పెళ్లి ఉండడంతో 2024 డిసెంబర్ నెలలోస్వంత ఊరుకు వచ్చారు.వీరి కుమారుడు మణితేజ (8) పిల్లలతో పాటు ఆరుబయట ఆడు కుంటుండగా ఊరకుక్క ఒక్కసారిగా బాలుని పై దాడి చేసి మెడ,భుజం పై కరిచి గాయపరుచగా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కుక్కకాటుకు సంబందించిన వ్యాక్సిన్,మందులు వైద్యుల సలహా మేరకు వాడారు. నయమౌతుందను కున్న తరుణంలో కొన్ని రోజుల తర్వాత తీవ్ర జ్వరం రావడంతో తిరిగి వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లగా రేబిస్ వ్యాది పూర్తిగా నయం అయిందో లేదో కాని అప్పటినుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికి రోజురోజుకు బాలుడుమణితేజ ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది.కొడుకు బ్రతికించుకోవాలని వైద్యం కోసం అష్టకష్టాలుపడి 50 లక్షల ఖర్చుచేసి నప్పటికీ తల్లిదండ్రుల కు కడుకోతే మిగిలింది.రెండురో జుల క్రితం చికిత్స పొందుతున్న బాలుడు అనంతలోకాలకు చేరాడు.ఒక్కగానొక్క కొడుకు మృతిచెందడం తోకన్నీరు మున్నీరౌతున్నారు.స్వగ్రామం కోటి లింగాలలో అత్యక్రియలు జరిపించారు .కుక్క కాటుకు గురై 15 నెలలపాటు చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడి చివరికి అనంతలోకాలకు చేరిన చిన్నారి మణితేజ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

# గర్భిణీని హత్య చేసిన భర్త

**-ఏడాదిన్నర క్రితమే ప్రేమ వివాహం**
**-కోరుట్ల మండలం మాదాపూర్‌లో ఘటన**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల,మార్చి 17 :** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. 4 నెలల గర్భిణీ భార్య పై భర్త కత్తితో దాడి చేసిచంపేశాడు. మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం ప్రసాద్, రాణి దంపతులకు కూతురు వైష్ణవి, కోరుట్ల పట్టణానికి చెందిన చిత్తరి సాయిలు, సాయవ్వ దంపతుల కుమారుడు హరిబాబుతో దాదాపు ఏడాదిన్నర క్రితం ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. ఇటీవల వైష్ణవి 4 నెలల గర్భిణీ కావడంతో తల్లిగారింట్లో ఉంటుంది. హరిబాబు కూడా భార్యతో ఉంటూ కోరుట్ల లోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉద్యోగం చేస్తు న్నాడు. సోమవారం రాత్రి ఇంట్లో వైష్ణవి, హరిబాబు దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో కోపొద్రేకంలో వైష్ణవిని కత్తితో విచక్షణరహితంగా దాడి చేయగా తీవ్ర రక్తస్రావంతో చనిపోయింది. మంగళవారం తెల్లవారు జామున గదికి బయట నుంచి గొళ్ళెం పెట్టి హరిబాబు వెళ్ళిపోయాడు. నిద్ర లేచిన వైష్ణవి తల్లిదండ్రులు అనుమానంతో గది తలుపులు తీసి చూసే సరికి వైష్ణవి



చనిపోయి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. డెడ్ బాడీ ని ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించారు.

# కొత్త సర్వీసుల కొరకు సరళమైన సర్వీస్ లైన్ ఛార్జీల విధానం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి జారీ చేసిన రెగ్యులేషన్ నం..1ఆఫ్ 2026 ప్రకారం, విద్యుత్ వినియోగదారులకు మరింత సులభతరం,పారదర్శకత కలిగించే విధంగా కొత్త సర్వీసుల కొరకు సర్వీస్ లైన్ ఛార్జీల (ఎస్ఎల్సి) విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామని జగిత్యాల సర్కిల్ సూపరింటెంట్ ఇంజనీర్



బొంకూరి సుదర్శనం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొత్త రికనెక్షన్లు, అదనపు లోడ్ కోసం సర్వీస్ లైన్ ఛార్జీలను సరళంగా, ఏకరీతిగా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు.లోడ్ ఆధారంగా మాత్రమేఛార్జీలు విధించడం జరుగు తుందని,క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన అవసరం లేకుండా త్వరితగతిన కొత్త సర్వీసులు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ విధానం మొత్తం ఏకఉఈంపరిధిలో అమలులో ఉంటుందని తెలిపారు.ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ను వేగంగా పొందగలరని, ముందుగా ఎంత ఛార్జీ చెల్లించాలో స్పష్టత ఉంటుందని, అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు.

# మందుల సామేల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** హిందూ ధర్మంపై ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని భారత్ సురక్ష . సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గాంధీభవన్ వేదికగా బ్రాహ్మణోత్తములు ఇచ్చిన ఆశీర్వచనాలను వక్రీకరిస్తూ వైదిక మంత్రాలను బూతులతో పోలుస్తూ బ్రాహ్మణ పండితులను హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన




వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మందుల సామేల్ దళిత ముసుగులో ఉన్న క్రిస్టియన్ అని, క్రిస్టియన్ మతాన్ని ఆచరిస్తూ రాజకీయంగా ఎస్సి రిజర్వేషన్స్ ఉపయోగించుకొని ఎమ్మెల్యే అయినా సామెల్ అసలైన దళిత సోదరులకు అన్యాయం చేస్తున్నాడని, శతమానం భవతి సర్వేజనా సుఖినోభవంతు అని దీవించే బ్రాహ్మణ పండితుల దీవెనలను నీచంగా మాట్లాడటం సరి కాదని ఇలాంటివారు హిందూ ధర్మంపై చేస్తున్న వ్యాఖ్యాలను బ్రాహ్మణులే కాకుండా హిందూ సమాజమంతా ఖండించాలని, సామెల్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, 22వ వార్డు కౌన్సిలర్ ఆరవ లక్ష్మి, చిట్ల గంగాధర్, భాశెట్టి దుబ్బరాజం, తునికి అంజన్న, బొందుకూరు శ్రీనివాస్, ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్



**చురకలు విలేకరి, మల్లాపూర్,మార్చి 17 :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ ఎ.అనిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి చెత్తా చెదారాన్ని శుభ్రంచేసి, స్టేషన్ లోని పాత ఫైళ్లను, రికార్డులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవన నిర్మాణ పనుల పరిశీలన



**చురకలు విలేకరి,బీర్పూర్,మార్చి 17 :** బీర్పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను మంగళవారం ఎంపివో మధుసూదన్ పరివీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ నిర్మాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు గడువు లోగా పూర్తి చేయాలని లబ్దిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీపతి స్వాతి రమేష్, ఉప సర్పంచ్ ఆసరి మహేష్,వార్డు సభ్యులు గడ్డం జమున, గజ్జె భాగ్యమ్మ, తట్ర రమేష్, పంచాయతీ కార్యదర్శి గుడాల మధుసూదన్, కారోబార్ మ్యాడ గంగారెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**చురకలు విలేకరి, బీర్పూర్, మార్చి 17 :** హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం బీర్



పూర్ మండల బిజెపి నాయకులు మండల తహసీల్దారు వినతిపత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రచారాల ఆర్భాటాలకే పరిమితం అవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్ ప్రధాన కార్యదర్శి బండారి రవి బిజెపి నాయకులు మామిడిపెల్లి లింగన్న, జెగిశెట్టి శ్రీనివాస్,కస్తూరి లక్ష్మణ్,ఉయ్యాల స్వామి,కొండ మల్లేష్,రఘువీర్ రెడ్డిపాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**చురకలు విలేకరి, బీర్పూర్,మార్చి 17 :** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు



శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి, ఫార్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతి,ఏఈవోలు శిరీష, వినోద్, సిబ్బంది వనిత, నీరజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**-అక్కపెల్లి బండ లింగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 17 :** కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామంలో బత్తుల రాజమణి ఆశయ్య బండ లింగంపల్లి గ్రామంలో మెతుకు సుజాత బాలచందర్ యాదవ్ లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని మంగళవారం గృహప్రవేశ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అక్క పల్లీలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగంగౌస్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక సర్పంచ్ మాదాసు స్రవంతి బాబుతో కలిసి రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం ప్రారంభించారు.అదేవిధంగా బండ లింగంపల్లి గ్రామంలో మెతుకు సుజాత బాలచందర్ యాదవ్‌ల ఇందిరమ్మ ఇళ్ళు నూతన గృహాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగంస్థానిక సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్‌తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.జిల్లా అద్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ కార్డులులేని వారికి రేషన్‌కార్డులు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు.ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మటి నరసయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా ఇస్తామని ప్రకటించడం పట్ల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిపక్ష పార్టీలు దీనిని రాజకీయం చేస్తున్నాయని ఆయన విమర్శించారు,గతంలో బేస్మెంట్ వరకు నిర్మించుకున్న ఇళ్లకు నాలుగు లక్షల రూపాయల చొప్పున ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.నియోజకవర్గంలో అభివృద్ధికి సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి నిధులు ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య పంచాయతీ కార్యదర్శులు కృష్ణ యాదవ్ పవిత్ర గ్రామశాఖ అధ్యక్షులు జంగ భూంరెడ్డి బాల్రాజ్ రమేష్ గౌడ్ ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు షేక్ గౌస్ బాయ్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి మర్రి శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి జంకె లచ్చిరెడ్డి జంకె జనార్దన్ రెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గుర్రాల రాజిరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్,ఎల్లా గౌడు సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు ఆకారం రాజు పడిగేల రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మె

**-తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఇజెఏసి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తూళ్ళ నాగరాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 17 :** విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మెకు దిగుతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఇజెఏసి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తూళ్ళ నాగరాజు హెచ్చరించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలపై తెలంగాణ జెన్ కో (టిజి జెన్ కో), ట్రాన్స్‌కో (టిజి ట్రాన్స్‌కో), ఎస్పీడిసిఎల్ (టిజి ఎస్పీడిసిఎల్), ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు (సిఎండి) సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఈ నెల 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నా,ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాల యాల వద్ద వంటా వార్పు నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.ఏప్రిల్ 7న 'ఛలో వరంగల' పేరిట ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామని, అప్పటికీ స్పందన లేకపోతే ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా

**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 17 :**

కరీంనగర్ బార్ అసోసియేషన్ 2026-2027 సం . కాను ఈ నెల 26 న జరిగే ఎన్నికల నేపద్యంలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను మంగళవారం ఎన్నికల అధికారి ముత్తోజు రామకృష్ణ చారి ప్రకటించారు.అధ్యక్ష పదవికి కొండల్ రెడ్డిఈ,లక్ష్మన్ జి,సజన్ కుమార్ పి,ఉపాధ్యక్ష పదవికి (జనరల్) భూం రెడ్డి యస్,శ్రీధర్‌రావు యస్,శివ కుమార్ బి,సయ్యద్ సాబిర్,ఉపాధ్యక్ష పదవికి (మహిళ) గీతారాణి జే, తిరుమల దేవి యం, ప్రధాన కార్యదర్శి పదవికి అరుణ్ కుమార్ కె,చంద్రమౌళి కె,కిరణ్ కుమార్ సి హెచ్,తిరుపతి కె,జాయింట్ సెక్రటరీ (జనరల్) పదవికి దేవకిషన్ యస్,శ్రీనివాస్ పి,కోశాధికారి పదవికి మల్లా రెడ్డి యమ్,ప్రభాకర్ యస్, రవీందర్ యం,శ్రీధర్ కె,స్వామి బి,లైబ్రరీ సెక్రటరీ పదవికి మొహ్మద్ కబీరుద్దీన్,మునీష్ యు,రాజేశ్ బి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి హరీశ్ కుమార్ కె,శ్రీకాంత్ బి, సీనియర్ ఈ సి మెంబర్ 30 ఏండ్ల సీనియారిటీ పదవికి మదన్ బాబు యం ,ప్రభాకర్ రావు పి,సీనియర్ ఈసి 20 ఏండ్ల సీనియారిటీ పదవికి ఇద్దరు,సీనియర్




ఈ సి 10 ఏండ్ల సీనియారిటీ మహిళ పదవికి ఇద్దరు,జూనియర్ ఈసి(జన రల్) పదవికి ఎనిమిది మంది,జూని యర్ ఈ సి (మహిళ) పదవికి ఐదు గురు పోటీ చేస్తున్నట్లు,జాయింట్ సెక్రటరీ (మహిళ) పదవి అనురాధ యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామ కృష్ణచారి తెలిపారు.

# కన్నాల మస్జిద్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ చాంద్ పాషా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 17 :** పాలకుర్తి మండలం కన్నాల జామే మస్జిద్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ చాంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మస్జిద్ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకొని ఎన్నికలు నిర్వహించగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా (సదర్)చాంద్ పాషా,ఉపాధ్యక్షులుగా (నాయబ్ సదర్) మీర్జా సాజిద్ బేగ్,కోశాధికారిగా తాజుద్దీన్,షేక్ తౌసిఫ్ భాష, సలహాదారులుగా మీర్జా జమీల్ బేగ్,ఎండి ఆబిద్ ఖాన్,మీర్జా యూసుఫ్ ,ఎండి అజార్ పాషా,మీర్జా సలీం బేగ్,సయ్యద్ ఖాదర్ పాష,రియాజ్ భాషా,షేక్ వసీం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. మస్జిద్ అభివృద్ధికి పాటుపడతామని ముస్లింల అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు.అనంతరం కమిటీ సభ్యులను సన్మానించి స్వీట్లు తినిపించారు.

# జిల్లాస్థాయి పోటీలకు విజేతలను ఎంపిక

**-ఎం.ఈ.ఓ.శోభారాణి**

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 17 :** వీణవంక మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి,జిల్లాస్థాయి పోటీలకు విజేతలను ఎంపిక చేసినట్లు ఎం.ఈ.ఓ.శోభారాణి తెలిపారు. మండలస్థాయి పోటీల్లో విజేతలైన విద్యార్థులు 100మీటర్ల పరుగు పోటీలో బాలికల విభాగంలో ఐ.ఆముద ప్రథమ,పి.శ్రీనిష ద్వితీయ, కె. సుధారక్ తృతీయ స్థానంలో నిలిచారు.బాలుల విభాగంలో ఎం. సాయి ద్వజ ప్రథమ, ఎం. జగదీష్ ద్వితీయ,ఎం.శ్రీనివాస్ తృతీయ స్థానంలో నిలిచారు.200 మీటర్ల పరుగు పోటీలో బాలికల విభాగంలో బి.రమ్య ప్రథమ, కె. సుధారక్ ద్వితీయ,ఎం. శిరీష తృతీయ స్థానంలో నిలిచారు.బాలుర విభాగంలో ఎం. సాయి ద్వజ ప్రథమ, ఎం. జగదీష్ ద్వితీయ,ఎం.శ్రీనివాస్ తృతీయ స్థానంలో నిలిచారు.ఖో-ఖో పోటీలో బాలికల విభాగంలో వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలుర విభాగంలో కె. రావిచెరువు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజేతలుగా నిలిచాయి.కబడ్డీ పోటీలో బాలికల విభాగంలో వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలుర విభాగంలో ఎ. కొండాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజేతలుగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం వి.శాంత, ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి శ్రీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్యూటీ చేస్తా...ఇబ్బందులు తొలగిస్తా..



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 17 :** తాను డ్యూటీ చేస్తూనే ప్రజల ఇబ్బందులను తొలగిస్తానని ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ అన్నారు. సుల్తానాబాద్ పాయింట్ వద్ద కరీంనగర్ పెద్దపల్లి రహదారి పైన గుంత పడడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఇదిగమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ దాన్ని సిమెంట్ తీసుకువచ్చి కంకర కలిపి పూడ్చి వేశారు. దీంతో ఆ దారి గుండా పోయే ప్రజలు వాహన చోదకులు అనిల్ ను అభినందించారు.గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అనిల్ సూచించారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిమ్‌లకు దుస్తుల పంపిణి

**-వీర్నపల్లి మండలం కి 40 ఎల్లారెడ్డిపేట మండలానికి 260 (ఈద్ కా తోఫా) దుస్తులు మంజూరు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 17 :** ముస్లింల పవిత్రమైన పండుగ రంజాన్ (రమదాన్) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాలకు చెందిన ముస్లింలకు 300 (ఈద్గా తోఫా) దుస్తులు మంజూరు చేయగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ కమిటీ కార్యాలయం లో ముస్లీమ్‌లకు ముస్లిం మైనారిటీ కమీటి సదర్‌లు జాంగీర్ ఆయూబ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ ఆద్వర్యంలో మంగళవారం ముస్లింలకు దుస్తులు పంపింణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి గిరిదర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు బండారి బాల్ రెడ్డీ గుర్రం రాములు రవి యాదవ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్,మెండె శ్రీనివాస్ యాదవ్ గుర్రాల రాజిరెడ్డి రఫిక్ అబ్జల్ షకీల్ ముస్లిం మైనార్టీ మండల కమిటీ నాయకులు లాల్బాయి షకీల్ బాయి సాధుల్ డీలర్ బాబా ముస్లీమ్ యూత్ నాయకులు షాబోద్దీన్ రఫిక్ అబ్జల్ బాయి సాహెబ్ బాయి తదితర ముస్లిం మైనార్టీ మండల కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కర్ రంజాన్ సందర్భంగా పంపిణి చేసిన దుస్తులు చాలా బాగున్నా యని ముస్లీమ్ లు సిఎం రేవేంత్ రెడ్డికి రాష్ట్ర వక్స్ బోర్డు చేర్మెన్ ఆజ్మాతుల్లా హూస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జీతం పెరిగినా హోదా పెరుగదు

**-సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంపన్న శ్రేణి వర్తించదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్ వివరించారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కేంద్రం లో ఉద్యోగాల్లో సంపన్న శ్రేణి రిజర్వేషన్ల వర్తింపు పై జీతం పెరిగినా హోదా పెరుగదని, ఆదాయం ఒక్కటే సంపన్న శ్రేణికి కొలమానం కాదని సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నాన్ క్రీమిలేయర్ సర్టిఫికెట్ల జారీ - సంపన్న శ్రేణి పై అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ సర్ క్యులర్ నెంబర్. ఈ /, 424/2014 తేదీ. 28-07-2014ద్వారా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లో పని చేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు క్రీమిలేయర్ వర్తించదని, అదే విధంగా గ్రూప్ 3,గ్రూప్ 4 స్థాయిలో మొదట ఉద్యోగం పొంది పదోన్నతి ద్వారా వార్షిక ఆదాయం రూ. 8లక్షలు దాటినా వారు క్రీమిలేయర్ కింద కు రారని, వారి పిల్లలు ఓ బీసీ లుగా పరిగణిశీప బడుతారని, గ్రూప్ -1 స్థాయి, గ్రూప్ -2 స్థాయి ఉద్యోగాల్లో నియామకం అయిన వారి పిల్లలు మాత్రమే సంపన్న శ్రేణి గా పరిగణలోకి వస్తారని, వివరణలతో సహా వివరించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథమ్, రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పి. అశోక్ రావు,వివిధ సంఘాల ప్రతినిధులు మానాల కిషన్, సింగం గంగాధర్, పుప్పాల నర్సింగారావు,ఎం. డి. యా కూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 17 :** మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలకు పనులకు సంబంధించి అభివృద్ధి పనులకు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరుతూ వాల్గొండ, గొర్రెపల్లి, వెంకటవుపేట, వాల్గొండ తండా గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జీ జువ్వాడి నర్సింగరావు ను మంగళవారం కలసి వినతి పత్రాన్ని అనదజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామంల్లోని జగ్గ చెరువు యొక్క నూతన మత్తడి నిర్మాణం, గంగపుత్రుల కుటుంబాలకు జీవనోపాధికి సహాకారం, వాల్గొండ-వెంకట్రావుపేట లింకు రోడ్డు నిర్మాణం, వాల్గొండ-గోరెపల్లి బీటీ రోడ్డు నిర్మాణం, జగిత్యాల-ఖానాపూర్ -నిర్మల్ మీదుగా నడిచే బస్సు వాల్గొండ గ్రామం వరకు కొనసాగించాలని సంబందిత అధికారులకు తెలిపి గ్రామాభివృద్ధికి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు యేలేటి వెంకట్ రెడ్డి, కనుముల వెంకటేష్, దరంషోత్ సురేందర్, నాయకులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి ఆలయంలో

# అన్నప్రసాద వితరణ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీపార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం స్వామి వారికి పంచామృత అభిషేకం, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణగా వించారు. కాసం బుచ్చయ్య పవన్,బాలాజీ ట్రేడర్స్ పూర్ణ చందర్, శ్రీనివాస్ లక్షట్టిపేటకు చెందిన వారు అన్న ప్రసాద వితరణ దాతలుగా నిలిచారు. వీరికి ఆలయకమిటి తరుపున స్వామి వారి చిత్రపటం బహుకరించి, శేషవస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# రేవంతన్నా కా సహారా-మిస్కీన్‌కు లబ్దిదారుల ఎంపిక





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 17 :** తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీస్ ఫైనాన్స్‌కార్పొరేషన్‌ద్వారా ప్రభుత్వం పొందుపరచిన లిరేవంతన్నా కా సహారా -మిస్కీన్‌ల కోసం" పథకం కోసం లబ్ధిదారుల ఎంపిక ను మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని ఫఖీర్/దూదేకుల/దూదేకుల ముస్లిం కమ్యూనిటీ అభ్యున్నతి, సంక్షేమం కోసం ఫఖీర్/దూదేకుల/దూదేకుల ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు మోపెడ్‌లు/ బైక్/ఈ-బైక్‌లను అందించేందుకు జిల్లాకు కేటాయించిన లక్ష్యం (5) అనుసారంగా ఐదుగురు లబ్దిదారులను జిల్లా స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి తదితరులు ఉన్నారు.

# ఎస్బిఐ చెక్కు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 17 :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ముత్యాల సంతోష్ కుటుంబానికి ఎస్బిఐ మంగళవారం అందజేయడం జరిగింది. సంతోష్ ఎస్బిఐలో లైఫ్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. మరణించిన సంతోష్ భార్య నామినీ అయిన ముత్యాల మానసకు ఐదు లక్షల చెక్కు జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మురళీమోహన్ పెద్దపల్లి బ్రాంచ్ ,సునీత అడ్వైసర్, యూనిట్ మేనేజర్ కాలింగ్దర్, సీనియర్ అడ్వైజర్ మధుకర్ అండ్ శ్రీనివాస్ ,రేగుల మొగిలి, రేగుల మొగిలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి

**-ఎంపీడీఓ శశికుమార్ రెడ్డి**



**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 17 :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని పెగడపల్లి ఎంపీడీఓ శశి కుమార్ రెడ్డి కార్యదర్శులకు సూచించారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 23 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శశి కుమార్ రెడ్డి మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హౌస్ టాక్స్ కలెక్షన్, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు, శానిటేషన్, వేసవికాలం దృష్ట్యా నర్సరీలలో మొక్కల సంరక్షణ, ఈజీఎస్ వర్క్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.

# జీవన్ మరో దారి...కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా....?

**-25న క్యాడర్‌తో సమావేశం.... అనంతరం పార్టీకి రాజీనామా**
**-ఏప్రిల్ 5న భారీ సభ ద్వారా గులాబీ పార్టీలో చేరిక**
**-అధిష్టానం బుజ్జగించిన.... రాజీనామా వైపే మొగ్గు**
**-5 నియోజకవర్గాల అభిమానుల ముక్కుమ్మడి రాజీనామా**
**-గులాబీ క్యాడర్‌కు జీవన్ చేరిక పై సంకేతాలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవలే తాను పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నానని చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటూ జగిత్యాల నియోజకవర్గంతో పాటు అటు రాష్ట్ర, ఇటు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఇటీవలి కాలంలో జగిత్యాల నియోజక వర్గంలో జరుగుతున్న సంఘటనలతో సీనియర్ నేత జీవన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం ఊపందుకొని చివరికి తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేనని స్వయాన జీవన్ రెడ్డి బహిరంగంగా అనేక మార్లు పేర్కొన్నారు.ఇటీవలే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా మోసిన వారికే కౌన్సిలర్ల బిఫాంలు కేటాయించాలని ఆయన వ్యాఖ్యనించగా, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వర్గానికి చెందిన వారికి పెద్దపీటవేసి జగిత్యాలలో 30 టిక్కెట్లు,రాయికల్‌లో 8టిక్కెట్లు కేటాయించడంతో జీవన్ రెడ్డి అధిష్టానం తీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిఫాంలు ఆశించి భంగపడ్డ కార్యకర్తలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా పోటి చేయించి వారికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిరహించి 25 సీట్లలో 15 మందిని గెలిపించుకున్నారు.అయితే బిఫాంల కేటాయింపులో తనకు అన్యాయం జరిగినా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవిని మాత్రం వలసవాదులుగా కాకుండా, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించాలని పార్టీ పెద్దలను కోరారు. అయితే మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికకు ఒక్క రోజు ముందు కూడా జీవన్ వర్గానికి చెందిన వారికే చైర్ పర్సన్ పదవి ఇస్తామని చెప్పి తీరా మున్సిపల్ చైర్పర్సన్ పదవిని కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రతిపాదించిన వారికే కేటాయించడంతో జీవన్‌రెడ్డి అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తాను ఎన్ని రోజులు అవమానాలు భరించాలని,కాంగ్రెస్ పార్టీలో తాను కొనసాగాలా వద్దా అనే అంశం ఆలోచిస్తున్నానన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ సీఎం కేసిఆర్‌తో మాట్లాడించినట్లు ప్రచారం జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభివృద్ధి కోసమే తాను ప్రభుతంతో కలసి పని చేస్తున్నానని చెబుతూ పార్టీ వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే వర్గానికి ఎందుకు పెద్దపీట వేస్తున్నారని పలు సందర్భాల్లో అధిష్టానాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల వేళ తన వర్గానికి పార్టీ బిఫాంలు కేటాయించకపోవడంతో స్వతంత్రులుగా బరిలో నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రచారం చేసి ఏకంగా 15మందిని కౌన్సిలర్లను గెలిపించుకున్నారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ చిన్నభిన్నం చేశారని, దీంతోనే రాయికల్ మున్సిపాలిటీని బిజెపి కెవసం చేసుకుందన్నారు.

**జీవన్ చేరికపై నాయకులకు కేసీఆర్ సిగ్నల్.....**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కు రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలోకి వస్తున్నట్లు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంభాషించినట్లు తెల్సింది. మాజీ మంత్రి కొప్పుల ఈశర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, పార్టీ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కలకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత,కోరుట్ల ఎమ్మెల్యే కలకుంట్ల సంజయ్ కు ఇటీవల కేసీఆర్ సాంకేతాలు ఇచ్చినట్లు, వారంతా జీవన్ రెడ్డి చేరికపై సుముఖంగా ఉన్నట్లు తెల్సింది.

**5 నియోజకవర్గాల క్యాడర్ తో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరిక....**

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరు తెచ్చుకున్న జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులు అందరి కంటే జీవన్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు.కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా జీవన్ రెడ్డి పేరొందారు. 2020లో టిపిసిసి చీఫ్ గా జీవన్ రెడ్డికి అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆయన పలు సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణలో అధికారం దక్కించుకోగా, అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా గెలిచి ఉత్తర తెలంగాణలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకెక కాంగ్రెస్ ప్రతినిధిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2018 ఎన్నికల్లో జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేగా ఓటమి పాలైన, 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో తొలి ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించి శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఏకైక సభ్యుడిగా ఉంటూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా అధికార బిఆర్ఎస్ పై పోరాటం చేశారు. ఆ సమయంలో అప్పటి సీఎం కేసిఆర్ జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించిన ఆయన మాత్రం పార్టీ ఫిరాయించకుండా పార్టీ పటిష్టతత కోసం పని చేశారు. ఈ నెల 25న గొల్లపల్లి రోడ్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జీవన్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన నాయకులు,వేములవాడ నియోజక వర్గంలోని మేడిపల్లి మండలంలోని కొందరు నాయకులు, చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి, వెల్లటూర్ ,ఎండపల్లి,పెగడపల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ పట్టాణాలకు చెందిన కొందరు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కూడా జీవన్ రెడ్డితో పాటు రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. ఏప్రిల్ 5న వీరందరితో జగిత్యాలలో కేసీఆర్ నేతృత్వంలో భారీ బహిరంగ సభ నిర్వహించి బిఆర్ఎస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిసింది.

**రైతు, ప్రజా వ్యతిరేకత పై ఇక పోరాటమే.....**

అధికార పార్టీలో ఉండటంతో ఇంతకాలంగా ప్రజా, రైతు వ్యతిరేక పథకాల పై మోనంగా ఉన్నా జీవన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేయనున్నట్లు తెలిసింది. పంటల భీమా పథకం, మొక్క జొన్న కేంద్రాలు తక్షణమే ప్రారంభం చేయాలని, మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వ వ్యతిరేకత పై సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడంతో తన నిరసన ప్రారంభం చేసినట్లు భావిస్తున్నారు.అదేవిధంగా మరిన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాల పై మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.

# జాతీయ వ్యవసాయ ప్రకృతి మిషన్‌పై రైతులకు అవగాహన

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 17 :**

వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ రైతువేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ ప్రకృతిమిషన్‌పై అవగాహన కల్పించారు .ఈ మిషన్ లో భాగంగా మొత్తం 125 మంది రైతులను కనపర్తి ,బేతిగల్ గ్రామాల నుండి ఎన్నుకోవడం జరిగిందనీ వ్యవసాయ అధికారి గణేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..శాస్త్రవేత్తలు భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యత, జీవామృతం,జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వాటి వాడకం వలన కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేశారు.అనంతరం రైతులకు జాతీయ వ్యవసాయ ప్రకృతి మిషన్ కిట్ ( క్యాలెండర్, ఐడెంటిటీ కార్డ్స్, మిషన్ అవగాహన పుస్తకాలు) అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్



వ్యవసాయ విస్తరణ అధికారులు సంగీత , అచ్యుత్, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు...పర్యావరణహితమే ముద్దు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 17 :** ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణహితమే ముద్దు అంటూ ప్లాస్టిక్ నివారణ కొరకు పోస్టల్ కార్డు ఉద్యమాన్ని చేపట్టిన సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి తన స్వంత గ్రామం గుల్లపేటలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో,గ్రామస్తులలో ప్లాస్టిక్ నివారణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.మంగళవారం విద్యార్థులచే తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలకు ప్లాస్టిక్ నివారణ గురించి తీసుకునే చర్యలకై పోస్టల్ కార్డు ద్వారా తమ వినతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మంచాల మేఘన,గంగాధరి రక్షిత,కనికరపు హన్విత,గంగాధరి సాహిత్య,గొల్లపల్లి హాసిని, గుజ్జేటి వర్షిత,గంగాధరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిఐ రాంనర్సింహారెడ్డి





**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అలాగే విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు.సిబ్బంది పనితీరు నుసమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్సై పి.ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో సాత్విక్ ఘన విజయం

**-ముస్తాబాద్ మహర్షి ఈ/ఎం హైస్కూల్‌కు గర్వకారణం : యాజమాన్యం**



**చురకలు, విలేఖరి,ముస్తాబాద్, మార్చ్ 17 :** ముస్తాబాద్ మండలంలోని మహర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు గర్వకారణమైన ఘనత సాధించింది.నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలు 2026లో విద్యార్థి కోడే సాత్విక్ అద్భుత విజయాన్ని సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చాడు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం,ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది సాత్విక్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ,అతని విజయాన్ని గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సంతోషంగా స్వాగతించారు. ఈ విజయంతో పాఠశాల విద్యా ప్రమాణాలు మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

# తాను ఇప్పటికి కాంగ్రెస్‌లోనే ఉన్నా..

**-సీఎంతో కలిసి పని చేస్తే పార్టీ వ్యవహారాల్లో జోక్యం ఎందుకు?**
**-పార్టీ ఫిరాయించిన 10 ఎమ్మెల్యేలను ప్రక్కన పెట్టడమే సమస్యకు పరిష్కారం**
**-జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం**
**-ఉగాది తర్వాత అన్ని విషయాలపై మాట్లాడుతా**
**-మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** తాను ఇప్పటికి కాంగ్రెస్ లోనే ఉన్నానని, సీఎంతో కలిసి పని చేసే వారికి పార్టీ వ్యవహారాల్లో జోక్యం ఎందుకని, పార్టీ ఫిరాయించిన 10 ఎమ్మెల్యేలను ప్రక్కన పెట్టడమే సమస్యకు పరిష్కారమని, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనమని, ఉగాది తర్వాత అన్ని విషయాలపై మాట్లాడుతానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ సభ్యుడని స్పీకర్ తీర్పునిచ్చారని, జీవన్ రెడ్డి పార్టీ కాంగ్రెస్ నుండి వెళ్ళిపోవాలని కోరుకోవడం లేదని ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యనించడం హాస్యస్పదంగా ఉందన్నారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని విడవలని ఎవరూ కోరుకోరని, పార్టీ వీడాలనే ఆలోచను మూలకారణం ఎవరు.. సంజయ్ కాదా అని ప్రశ్నించారు. సంజయ్ ది ఏ పార్టీ.. తనతో కలిసి పనిచేస్తానని వ్యాఖ్యనించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తున్న అంటున్నారుని, ఎమ్మెల్యే ఎవరైనా ప్రభుత్వంతో కలిసి పని చేస్తారని, కలిసి పని చేయడం అంటే కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమా అని ప్రశ్నించారు. తాను కూడా కేసిఆర్ తో కలిసి పనిచేశానని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశానని, కలిసి పని చేస్తున్న అనే నెపం తో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల్లో జోక్యం చేసుకుంటున్నారని, సంజయ్ జోక్యంతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయినని, ఎమ్మెల్యే సంజయ్ వచ్చి కాంగ్రెస్ లో చిచ్చు పెట్టకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. 2019 మినహా జగిత్యాల లో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, 1995 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జగిత్యాల, మల్యాల, కోడిమ్యాల గెలిచామని, కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు దశాబ్దాలుగా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, స్థానికంగా తాము ఉద్యమాలు చేశామని, విద్యుత్ అదనపు బిల్లుల పై, చీప్ లిక్కర్ రద్దుకు పోరాటం చేశామన్నారు. ఎమ్మెల్యే సంజయ్ ది ఏ పార్టీ ఓ ఆయనకే తెలియదని, ముందు ఆయనది ఏ పార్టీ తెలుసుకోవాలని హితవు పలికారు. పార్టీ వీడే పరిస్థితి ఎంత బాధాకరమని, ఎంత వేదన.. చేసేది చేస్తూ శ్రీరంగ నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా రాజ్యంగా నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని, నిబంధనలు ఉల్లంఘించుకుంటూ తమకు నీతులు చెప్పటం ఏమిటి అని నిలదీశారు. తాను ఎక్కడ ఉన్న అంకిత భావంతో పని చేశానని, ఇకముందు కూడా చేస్తానని, బలహీన వర్గాలకు కేటాయించిన ఛైర్పర్సన్ చట్టంలో లోపం సవరించకుండా.. ఉన్నత వర్గాలకు కేటాయించారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సవరించి బలహీన వర్గాలకు కేటాయించిన ఇది తన అంకిత భావానికి నిదర్శనమన్నారు. యావర్ రోడ్డు పై అనుమతులకు భిన్నంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన.. ఇప్పటి వరకు స్పందన లేదని, పెట్రోల్ పంపు పేరిట ఆక్రమించుకున్న వారి పై కమిటి వేశారని, నివేదిక బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలు తొలగింపు అభివృద్ధిలో భాగం కాదా అని, ఏ నిర్ణయమైన రాజ్యాంగ బద్దంగా ఉండాలని, రాజ్యాంగాన్ని అతిక్రమించేలా ఉండవద్దని, చట్ట సభకు ఎంపికైన సభ్యుడు.. రాజ్యాంగానికి బద్దుడైఉండాలన్నారు. తాను కాంగ్రెస్ లో ఉన్న.. ఉండాలనే కోరుకుంటున్నానన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్న నియోజకవర్గం జగిత్యాల నియోజక వర్గమని, పార్టీ ఆదేశాల మేరకు కేసీఆర్ పై పోటీ చేశానని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష అభ్యర్థికి 74 శాతం వచ్చిన అభ్యర్థి ఎవరు లేరని, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనమని, ప్రజలు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులు సాధించుకోలేక పోతే నువ్వు ప్రజా ప్రతినిధిగా అనర్హుడివని, తాను ఇప్పటికీ కాంగ్రెస్ లోనే ఉన్నానని, పార్టీ వీడాలనే ఆలోచనకు సంజయ్ కుమార్ ప్రధాన పాత్రధారుడని, జగిత్యాల లో ఉత్పన్నమైన సమస్యకు పరిష్కారం కనపడటం లేదన్నారు. రాజకీయాల్లో ప్రధానమైన కోరుకునేది గౌరవమని, అభిమానాన్ని చంపుకొని ఉండటం సాధ్యం కాదని, ఎమ్మెల్యే సంజయ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బాధ్యత ఉందని, ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో కొన్ని అమలు చేసింది.. మరి కొన్ని చేయాల్సి ఉందని, రూ. 500 లకు సిలిండర్ డబ్బులు విడుదలలో, రైతు భరోసా నిధులు విడుదలలో జాప్యంలో అసంతృప్తి ఉందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తక్షణమే పెన్షన్ మంజూరు చేశారని, పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కి దూరంగా పెట్టాలని, ఇదే పరిష్కారం..అప్పుడే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, పది మంది ఎమ్మెల్యేలను అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పని చేయమని చెప్పాలని, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా దూరం పెట్టాలన్నారు. ఐదేళ్లు ఏకైక ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలు లేవనెత్తానని, హిందూ సమాజానికి ఆదర్శమైన శ్రీరామచంద్ర స్వామి, శ్రీరామ నవమిని దృష్టిలో ఉంచుకొని ఫ్లెక్సీలు తొలగించి, నూతన ఫ్లెక్సీ ఏర్పాటు చేశామన్నారు. 1984 నవంబర్లో తాను పార్టీ మారేటప్పుడు తాను తన పదవికి రాజీనామా చేసి లేఖను గవర్నర్ కు పంపానని గుర్తు చేశారు.

# ఆగని మంటలు...కౌశిక్ వర్సెస్ సిపి

**-మరోసారి అసెంబ్లీ వేదికగా కౌశిక్ ఆరోపణలు**





**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం మధ్య చిచ్చురేపిన సెగలు చల్లారడం లేదు.వీణవంకలో సమ్మక్క జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డి దంపతులను పోలీసు అధికారులు అడ్డుకున్న సందర్భంగా వివాదం చెలరేగింది. అనంతరం కౌశిక్ రెడ్డి ధర్నాకు దిగడం, పోలీసు కమిషనర్ పై ఆరోపణలు చేయడం సంచలనం రేపింది.తాజాగా మరోసారి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద నుండి సిపి పై తీవ్ర విమర్శలు చేశారు.

**ప్రైవేటు వ్యక్తులతో ఫైరింగా?**

కరీంనగర్లోని ఎలగందల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారని,ఇందులో సిపి భార్యతో పాటు ఐదుగురు స్నేహితులు పాల్గొ న్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. కేవలం జల్సాగా కాల్పులు జరిపితే బోనాలపల్లికి చెందిన అమృతమ్మ అనే మహిళకు గాయమైందని ఆయన ఆరోపించారు.ఈ విషయాన్ని ఎందుకు ఇన్ని రోజులు కప్పిపుచ్చారని దీనికి సంబంధించిన వార్త మంత్రి వివేక్ కు చెందిన పత్రికలో కూడా ప్రచురిత మైందని తెలిపారు.మొదట గ్రామస్తులు రాయి వచ్చి తగిలిందని అనుకున్నారని, కానీ పోలీసులు కానీ వారు కాల్పులు జరపగా గాయమైనట్టు తర్వాత తెలిసిందని వివరించారు.

**పవిత్ర రంజాన్ మాసంలో దావతులా?**

పవిత్ర రంజాన్ మాసంలో సిపి పీకల దాకా తాగి నృత్యాలు చేశారని దీనికి సంబంధించిన వీడియోలను కౌశిక్ రెడ్డి ప్రదర్శించారు.ముస్లింలు తనను అపార్థం చేసుకోవద్దని ఆయన కోరారు.ఆయన తన చేష్టల ద్వారా యువతకు ఏం సందేశం ఇస్తున్నారని, గంజాయిని డ్రగ్స్‌ను అరికట్టాల్సిన పోలీసు అధికారులే వాటిని వినియో గించినట్లుగా అనుమానం ఉందని ఆయన అన్నారు.

**పోలీసు సిబ్బందికి హైదరాబాదులో డ్యూటీలా?**

ఇద్దరు పోలీసు కానిస్టేబుల్‌లకు సిపి హైదరాబాదులో డ్యూటీలు వేశారని ,సీపీకి చెందిన మిత్రుని తండ్రి వద్ద ఇద్దరు సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని అక్కడ ఒక ఇన్నోవా వాహనాన్ని కూడా పెట్టారని ఇది నిబంధనలకు విరుద్ధమని కౌశిక్ రెడ్డి ఆరోపించారు.కానీ రికార్డుల ప్రకారం ఆ ఇద్దరు కానిస్టేబుళ్లు ఇక్కడే పని చేస్తున్నట్టుగా రికార్డులు చెబుతున్నా యని, ఇన్నోవా వాహనాన్ని కూడా డీజీపీ ఆఫీసు పక్కన పార్కు చేస్తున్నారని దీనిపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**హోంగార్డుల వద్ద కూడా డబ్బుల వసూళ్లు**

కరీంనగర్ సిపి హోంగార్డులను బదిలీ చేస్తానంటూ 186 మంది హోంగార్డుల వద్ద కోటి 86 లక్షల వసూలు చేశారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సిఐ సృజన్ రెడ్డి బ్రోకర్ గా నియమించుకొని వేరొక ఫోన్ నెంబర్ నెంబర్ ఫోన్ పే తో డబ్బులు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అంతేకాకుండా సిపి కరీంనగర్లోని ఎస్సైలు సిఐ ల వద్ద బాటిల్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

**పోలీసులకు అన్నీ చేసింది కేసీఆరే**

పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలో నాడు పోలీసుల సంక్షేమానికి చేసింది ఏమీ లేదని కౌశిక్ విమర్శించారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసులకు వేతనాల పెంచారని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశా, అత్యాధునిక పోలీస్ స్టేషన్ను నిర్మించారని, కొత్త వాహనాలు ఇచ్చారని, పోలీసులకు గౌరవం పెంచారని కౌశిక్ రెడ్డి అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పోలీసులకు వేతనాలు పెంచలేదని, వారికి రావలసిన టి ఏ లు డిఏలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పోలీసులంతా కేసిఆర్ అభిమానులేనని తమకు ఎక్కడ ఏం జరిగినా సమాచారం ఇస్తారని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ సి పి సమాచారం ఎందుకు బయటకు చేరవేస్తున్నారు? అంటూ పోలీసులను వేధిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తాను చేసిన ఆరోపణలు అబద్ధం అయితే తన పదవికి రాజీనామా చేయడంతో పాటు శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటారని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కరీంనగర్ సిటీ విషయంలో వెంటనే స్పందించి డిజిపి, ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే డబ్బు మూటలు వారికి పంపిస్తున్నట్టు అనుమాన పడాల్సి వస్తుందని ఆయన అన్నారు. కరీంనగర్ సిటీ విషయంలో తన పోరాటం ఆగదని త్వరలోనే అసెంబ్లీలో స్పీకర్ను కలుస్తానని ఆయన అక్రమాలు వివరిస్తానని అసెంబ్లీలోనూ మాట్లాడతానని కౌశిక్ హెచ్చరించారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్



**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 17 :** ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత ...ఆత్మీయత కనిపిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని అన్నారు.మతసామరస్యానికి ప్రతీకగా రంజన్ మాసమని అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.సుమారు 500మంది ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,కమిషనర్ కీర్తి నాగరాజు, తాహ సిల్దార్ నాగార్జున ఎంపీడీవో చిరంజీవి, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, రాకేష్, మైనార్టీ అధ్యక్షులు సోహెల్, ఇమామ్ నబి సాబ్ మైనార్టీ నాయకులు షాకీర్,మున్ను, ఇంతయాజ్ ,శంశీర్,మోషన్ బాబా, మసూద్, మాజీ మున్సిపల్ చైర్మన్లు మోర హనుమాన్లు, నాయకులు రవీందర్ రావు,తురగ శ్రీధర్,కొల శ్రీనివాస్,మరిపెల్లి శ్రీనివాస్ ,మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు,ఎలిగేటి అనిల్, సర్పంచులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.